రుణమాఫీ కాని రైతుల కోసం గ్రీవెన్స్ : మంత్రి పొన్నం

కొత్తకొండ ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి

భీమదేవరపల్లి, ఆగస్టు 20 : అర్హత ఉండి రుణ మాఫీ పొందని రైతుల కోసం గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తకొండలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రుణమాఫీపై ప్రతిపక్షాల ఆరోపణలు సరికాదన్నారు. కేంద్రం నుంచి రైతులకు ఏం చేశారో బీజేపీ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. రూ.రెండు లక్షలకు పైగా కూడా మాఫీ చేయడానికి యోచిస్తున్నామని తెలిపారు. రుణమాఫీ రాని రైతులు రైతు వేదికల్లో వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు. కాగా, కొత్తకొండ వీరభద్రస్వామి నక్షత్ర దీక్షల్లో భాగంగా మంగళవారం అఘోర రుద్ర పాశుపత హోమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో కిషన్‌రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, రమేశ్, వినయ్, సందీప్‌కుమార్, వీరభద్రయ్య, శరత్‌చంద్ర, శివకుమార్, శ్రావణ్, గురుప్రసాద్, సిబ్బంది రవీందర్, నారాయణరావు, రాజేందర్, భిక్షపతి, రాజు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని గట్లనర్సింగాపూర్‌లో ఈ నెల 28 నుంచి మూడు రోజులపాటు వైభవంగా జరిగే లక్కాకులమ్మ జాతర వాల్ పోస్టర్‌ను కొత్తకొండలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. జాతర వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు కుక్కముడి ప్రభుదాసు, అధ్యక్షుడు మండల రవీందర్, డైరెక్టర్లు జనగాం సుధాకర్, చల్లూరి రవీందర్, రాంపల్లి రాజవీరాచారి, ఆకుల రంగయ్య, గడల రాజయ్య, బామండ్లపల్లి ప్రభాకర్, మండ శ్రీధర్, నీలి గొండ వీరస్వామి, గుర్రపు కొమురయ్య, రాచర్ల శివ, ఏనుగుల మధు, సట్ల శ్రీనివాస్, మంత్రి కుమారస్వామి, బామండ్లపల్లి కనకయ్య పాల్గొన్నారు.

'రుణ మాఫీపై అయోమయంలో రైతులు'

శాయంపేట, ఆగస్టు 20 : రుణమాఫీ విషయంలో రైతులు అయోమయంతో బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ అన్నారు. శాయంపేటలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రూ.రెండు లక్షల రుణ మాఫీ చేశామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి చేసిందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందన్నారు. ప్రజలను మభ్యపెడుతూ కాలం వెల్లదీస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో మైలారం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్, పత్తిపాక బీఆర్ఎస్ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, నాయకులు కుతాటి రమేశ్, పెంబర్తి భరత్, బీఆర్ఎస్వీ నాయకుడు అరికిల్ల వెంకట్ పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల తిప్పలు

యూరియా కోసం క్యూలో ఉన్న రైతులు

కమలాపూర్, ఆగస్టు 20 : మండలంలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం కమలాపూర్ పీఏసీఎస్ వద్ద యూరియా బస్తాల కోసం రైతులు క్యూ కట్టారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పీఏసీఎస్‌లకు మాత్రమే సరఫరా చేస్తుండడంతో యూరియా దొరక్క రైతులు మండల కేంద్రానికి పరుగులు పెడుతున్నారు. ప్రైవేటు వ్యాపారులకు ఇవ్వకపోవడంతో ఫర్టిలైజర్ షాపుల్లో దొరకడం లేదు. ఓ వైపు రుణమాఫీ విషయంలో బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న రైతులకు ఇటు యూరియా బస్తాల కోసం పీఏసీఎస్‌లకు వెళ్లడం ఇబ్బందికరంగా మారింది. మండలంలో 23 గ్రామాల్లో పంటలకు ఎరువులు అందించే సమయం కావడంతో సకాలంలో యూరియా బస్తాలు అందడం లేదు. దీంతో పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ తీసుకుని రైతులు క్యూలో నిలబడుతున్నారు. ఒక్కో రైతుకు మూడు బస్తాలు ఇస్తుండడంతో తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి రెడ్డి సంఘం పరామర్శ

నివాళులర్పిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

ఆత్మకూరు, ఆగస్టు 20 : మండలంలోని గూడెప్పాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ ఓరుగంటి గోవర్ధన్ తల్లి ఓరుగంటి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్‌రెడ్డి పరామర్శించారు. సమ్మక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల లోకమంతరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల నర్సింహారెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు స్వామిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బీరం సుధాకర్‌రెడ్డి, రెడ్డి సంఘం ఆత్మకూరు, దామెర మండలాల అధ్యక్షులు రేవూరి సంపత్‌రెడ్డి, కేతిపల్లి శ్రీధర్‌రెడ్డి, నాయకులు కాంతాల రవీందర్‌రెడ్డి, చిదిరాల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME
I, the undersigned KATTEKOLA VENKATRAMA RAO (Old Name), previously called KATTEKOLA VENKTRAM RAO (Old Name) and Residing at H.No. 2-12-294/1, Vidyaranyapuri, Opp: KUC 2nd Gate, Hanumakonda Dist.-506009, T.S. India and Solemnly Declare.

CHANGE OF NAME
★I, KOMATI BHARATHWAJA (New Name) Previously called KOMATI BHARADWAJA (Old Name), S/o KOMATI KISHORE R/o., H.No. 11-21-103, Snehanagar, Kashibugga, Warangal district-506002, T.S. solemnly declare.
NTW-17202

CHANGE OF NAME
★I, GANGISHETTI SREENIVASULU (New Name) previously called GANGISETTI SRINIVASULU (Old Name), S/o GANGISHETTI NARASAIAH R/o H.No. 9-10-138, Pinnavari Street, Warangal district - 506002, T.S. solemnly declare.
NTW-17201

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

24లోగా వంద దరఖాస్తులు అప్‌లోడ్ చేయాలి

- కలెక్టర్ పీ ప్రావీణ్య
- ఎల్ఆర్ఎస్ ప్రత్యేక బృందాలతో సమావేశం

హనుమకొండ : కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ : బల్దియాలో సమీక్షిస్తున్న మేయర్ సుధారాణి

హనుమకొండ, ఆగస్టు 20 : వచ్చే శనివారం లోపు వంద ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి, అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటగా సంపూర్ణంగా ఉన్న దరఖాస్తులను పరిశీలించాలన్నారు. దరఖాస్తులకు డాక్యుమెంట్లు, ప్లాట్ ఇమేజెస్, మాస్టర్ ప్లాన్ జత చేసి ఉండాలన్నారు. ఆ స్థలం ప్రభుత్వానిదా, శిఖం భూమి, ఎఫ్టీఎల్ పరిధిలో ఉందా అని పరిశీలించాలని సూచించారు. బృందాలు క్షేత్రస్థాయిలో సర్వే నంబర్ల ప్రకారం వెళ్లే పని సులభమవుతుందన్నారు. బృందంలోని సభ్యులందరూ లాగిన్ అయ్యేలా చూడాలన్నారు. ఎవరికి కేటాయించిన మండలానికి సంబంధించిన అప్లికేషన్స్ మాత్రమే పరిశీలించాలన్నారు. ఈ ప్రక్రియను చాలా జాగ్రత్తగా చేయాలని, ఎలాంటి పొరపాటు లేకుండా దరఖాస్తులు అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఎవరైనా కావాల్సిన డాక్యుమెంట్లు జత చేయకపోతే హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వారి దరఖాస్తు నంబరుతో వచ్చి డాక్యుమెంట్లను జత చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్‌వో గణేశ్, హనుమకొండ ఆర్డీవో వెంకటేశ్ పాల్గొన్నారు. కాగా, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా చేయాలని, అవసరమైతే తాత్కాలిక అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లను ఆదేశించారు. మంత్రి తోపాటు సీఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు ఎల్ఆర్ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్‌వోఆర్ చట్టంపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ నుంచి జరిగిన కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో జీడబ్ల్యూఎంసీ, కుడా పరిధిలో 91వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయనితెలిపారు. వీటి సత్వర పరిష్కారానికి టీములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల్లో ప్రభుత్వ భూములు ఏమైనా ఉన్నాయో తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. పరకాలకు సంబంధించి మ్యాపింగ్‌లో వరంగల్ జిల్లా పరిధిలో లాగిన్ అవుతున్నట్లు పేర్కొన్నారు. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందించి, సరిచేస్తామని తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ : ఎల్ఆర్ఎస్‌ను నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని మేయర్ గుండు సుధారాణి సూచించారు. కార్పొరేషన్‌లో టౌన్‌ప్లానింగ్ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించి, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్షించారు. గ్రేటర్ పరిధిలో 85 వేలకు పైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిని స్క్రూటినీ చేసేందుకు బల్దియా, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో 12 బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుల సందేహాలను నివృత్తి చేసేందుకు బల్దియా ప్రధాన కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీంద్ర రాడెకర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, లీగల్ అధికారి శ్రీనివాస్, ఏసీపీలు శ్రీనివాస్‌రెడ్డి, ఖలీలుద్దీన్, ఇన్‌చార్జి ఏసీపీలు ఈర్షద్, రజిత, టీపీఎస్‌లు పాల్గొన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కమలాపూర్, ఆగస్టు 20 : మండలంలోని అంబాల శివారులో ఇసుక లోడ్‌తో వెళ్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సీఐ హరికృష్ణ మంగళవారం తెలిపారు. పెట్రోలింగ్ చేస్తుండగా అంబాల శివారులో ఇసుకతో హనుమకొండ వైపు వెళ్తున్న నాలుగు ట్రాక్టర్లు పోలీసులకు కనిపించాయి. దీంతో వాటిని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్లు కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన చందుపట్ల శ్రీధర్‌రెడ్డి, ఉడుత కుమార్, మండలంలోని మర్రిపెల్లిగూడెంకు చెందిన బత్తిని కుమార్, గిరిమల్ల రాజేశ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

హసన్‌పర్తి, ఆగస్టు 20 : పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్ధాపూర్‌లో జరిగింది. సీఐ వట్టే చేరాలు కథనం ప్రకారం.. మండలంలోని సిద్ధాపూర్‌కు చెందిన బొక్క చిరంజీవి(30)కి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిరంజీవి ఏ పని చేయకుండా తిరుగుతూ మద్యానికి బానిసై భార్యతో తరచూ గొడవ పడుతుండేవాడు. గొడవను భరించలేక భార్య రాధిక పిల్లలను తీసుకొని వారం రోజుల క్రితం పుట్టింటికి వెళ్లింది. రమ్మని చెప్పినా ఆమె ఇంటికి రాకపోవడంతో మనస్తాపానికి గురైన చిరంజీవి ఈ నెల 18న గడ్డిమందు తాగాడు. గమనించిన స్థానికులు వెంటనే చిరంజీవిని ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ప్లెక్సీ చింపిన ఇద్దరిపై కేసు

ఆత్మకూరు, ఆగస్టు 20 : అగ్రంపహాడ్‌లో రైతు రుణమాఫీపై కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ప్లెక్సీని అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు చింపినట్లు మంగళవారం మదాసి బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆరా తీయగా ఈ నెల 17న అర్ధరాత్రి కొమ్ము రాజు, మడిపెల్లి సమ్మయ్య దాన్ని చింపినట్లు పోలీసులు గుర్తించారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు.

మహిళకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ

మహిళ ను కాపాడిన సీఐ

కమలాపూర్, ఆగస్టు 20 : మద్యానికి బానిసైన భర్త వేధింపులు భరించలేక మండలంలోని ఉప్పల్ రైల్వే గేట్ సమీపంలో కొడుకుతో సహా రైలుకింద పడి ఆత్మహత్యాయత్నం చేసిన మహిళను సీఐ హరికృష్ణ కాపాడారు. ఈ సంఘటన మంగళవారం జరిగింది. సీఐ కథనం ప్రకారం.. హనుమకొండ మండలం కోమటిపల్లికి చెందిన పద్మకు మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన వక్కల కిరణ్‌తో వివాహం జరిగింది. వీరికి కుమారుడు ఉన్నాడు. భర్త కిరణ్ మద్యం తాగి రోజు గొడవలు పెడుతుంటే భరించలేక కొడుకు నాగచైతన్యతోపాటు పద్మ ఉప్పల్ రైల్వేగేట్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించింది. ఇది గమనించిన రైల్వే సిబ్బంది వెంటనే మహిళను పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సీఐ సంఘటన స్థలానికి చేరుకుని పద్మను ఆమె కొడుకు నాగచైతన్యను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం వారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

రూ.2.22 లక్షల అక్రమ మద్యం పట్టివేత

ఐనవోలు, ఆగస్టు 20 : అక్రమంగా తరలిస్తున్న భారీ మద్యాన్ని పట్టుకున్నట్లుగా ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. కక్కిరాలపల్లి మీదుగా అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించగా ఆటోల్లో అనుమతులు లేకుండా అక్రమంగా సుమారుగా రూ.2.22 లక్షల విలువ గల మద్యం గుర్తించినట్లు తెలిపారు. ఆ మద్యాన్ని సీజ్ చేసి, దాన్ని తరలిస్తున్న కంఠాత్మకూర్‌కు చెందిన గుడికందుల రమేశ్, పంథిని గ్రామానికి చెందిన సట్ల హరీశ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సోదాల్లో కానిస్టేబుల్ హేమకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టాలు 8వేలు.. రుణమాఫీ 3,300 మందికే..

దరఖాస్తు కోసం పరకాల రైతు వేదికకు వచ్చిన రైతులు

పరకాల, ఆగస్టు 20 : రూ.రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనలు ఆచరణలో ముందుకు సాగడం లేదు. దీంతో రుణమాఫీ కాని రైతులు వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నారు. మొత్తంలో కనీసం 40 శాతం మందికి కూడా రుణమాఫీ కాలేదు. పరకాల మండల వ్యాప్తంగా మొత్తం 8వేల పట్టదారు పాసుపుస్తకాలు ఉంటే మొదటి విడుతగా 900 మందికి, రెండో విడుత 1500 మందికి, మూడో విడుత 900 కలుపుకుని మొత్తంగా 3,300మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగింది. ఇంకా సుమారు 59శాతం ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమకావాల్సి ఉంది. రుణమాఫీ కాని రైతులు కార్యాలయాలు, రైతు వేధికలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన చెల్పూరి భాస్కర్‌కు రూ.1.2లక్షల రుణం ఉండగా ఆధార్ కార్డుకు, పట్టాదారు పాస్ బుక్కుకు పేరు సరిపోకపోవడంతో రుణమాఫీ జరుగలేదని తెలిపారు. దీంతో అతడు 15రోజులుగా వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. కానీ ఇప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదు.

దరఖాస్తులు మాత్రమే స్వీకరిస్తున్నాం...

రూ.రెండు లక్షల లోపు రుణాలు ఉండి మూడు విడతల్లో రుణమాఫీ జరుగని రైతుల నుంచి రైతు వేదిక భవనాలు, మండల వ్యవసాయ శాఖ కార్యాలయాల వద్ద వినతులు స్వీకరిస్తున్నామని ఏవో శ్రీనివాస్ తెలిపారు. కానీ, ఆ దరఖాస్తులను ప్రభుత్వానికి పంపించే ఎలాంటి ప్రక్రియ ఇప్పటి వరకు చేపట్టలేదని, దీంతో దరఖాస్తులను రైతుల వద్దనే ఉంచుకోవాలని కొంత మంది చెబుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా పంపిస్తామని తెలిపారు. జీవోలో పేర్కొన్న విధంగా రూ.రెండు లక్షలకు పైబడి ఉన్న రుణాలు చెల్లించాలని చెబుతున్నామని, అది చెల్లిస్తే ఎప్పుడు రుణమాఫీ వస్తుందనే సమాచారం ఇప్పటి వరకు లేదని తెలిపారు.

నిరసన తెలుపుతున్న ఆదర్శ లా కాలేజీ విద్యార్థులు

దుండగులను కఠినంగా శిక్షించాలి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 20 : వైద్యురాలిపై లైంగిక దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆదర్శ లా కళాశాల విద్యార్థులు అబ్దుల్ రహమాన్, గాదవ్ పృథ్వీ, అభిషేక్, రజిత డిమాండ్ చేశారు. మంగళవారం కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీని హనుమకొండ జూనియర్ కాలేజీ వరకు నిర్వహించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో శివకుమార్, కృష్ణవేణి, మొహమ్మద్ అర్షద్, సయ్యద్ కలీం, గురుశేఖర్, లక్ష్మణ్, ప్రియాంజలి, మౌనిక, అనూష, ముజాహిద్, రోహిత్, ఆదిత్య, కల్పన, పాల్గొన్నారు.

ఎంజీఎం సర్కిల్‌లో జూడాల ర్యాలీ

వరంగల్ : కలకత్తాలో యువ వైద్యురాలిపై జరిగిన లైంగికదాడి, హత్య ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలని జూనియర్ డాక్టర్లు మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. కేఎంసీ జూనియర్ డాక్టర్స్ ఆధ్వర్యంలో ఎంజీఎం సర్కిల్ నుంచి కాశీబుగ్గ మీదుగా సంరక్ష దవాఖాన ర్యాలీ నిర్వహించారు. బెంగాల్ ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించి, భాదిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

'రైతులను మోసం చేసిన ప్రభుత్వం'

ఐనవోలు, ఆగస్టు 20 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసిందని బీజేపీ జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదన్నారు. రుణమాఫీపై రైతులకు క్లారిటీ లేక బ్యాంకులు, వ్యవసాయాశాఖ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఎంతో మనోవేదన అనుభవిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

హనుమకొండ ఏడీఏగా లక్ష్మీనారాయణ

హనుమకొండ సబర్బన్, ఆగస్టు 20 : హనుమకొండ వ్యవసాయ డివిజనల్ అధికారి(ఏడీఏ)గా మహబూబాబాద్‌లో పనిచేస్తున్న లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. హనుమకొండలో పనిచేస్తున్న కేతిడి దామోదర్‌రెడ్డి ములుగు జిల్లా ఏటూరునాగారానికి బదిలీ అయ్యారు. జిల్లాలో హనుమకొండ, హసన్‌పర్తి రెండు వ్యవసాయ డివిజన్లు ఉన్నాయి. జిల్లాల విభజన నుంచి దామోదర్‌రెడ్డి రెండు డివిజన్లకు ఏడీఏగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన స్థానంలో లక్ష్మీనారాయణను నియమించారు. అయితే, హసన్‌పర్తికి ప్రత్యేకంగా ఏడీఏను నియమిస్తారా..? లేకపోతే లక్ష్మీనారాయణనే కొనసాగిస్తారా? అనేది ప్రశ్నార్థంగా మారింది. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయాధికారుల బదిలీల ప్రక్రియ పూర్తయింది.

ఎస్సార్‌యూకు 98 ర్యాంక్

హసన్‌పర్తి, ఆగస్టు 20 : అనంతసాగర్ శివారులోని ఎస్సార్ విశ్వవిద్యాలయం ఎన్ఐఆర్ఎఫ్ ఇంజినీరింగ్ విభాగంలో జాతీయస్థాయిలో 98 ర్యాంకు సాధించినట్లు చాన్స్‌లర్ ఏ వరదారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సార్‌యూలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విభాగంలో జాతీయస్థాయిలో 98 ర్యాంకు, యూనివర్సిటీ కేటగిరిలో 101-150 ర్యాంక్ బాండ్, ఓవరాల్ కేటగిరిలో 151-200 ర్యాంక్ బాండ్ సాధించినట్లు పేర్కొన్నారు. వీసీ దీపక్‌గార్, రిజిస్ట్రార్ అర్చనారెడ్డి, ఫ్యాకల్టీ డీన్ మహేశ్, గోపినాథ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన 'లయన్స్ క్లబ్'

ఐనవోలు, ఆగస్టు 20 : లయన్స్ క్లబ్ 1000 ఫిల్లర్స్ ఇంటర్నేషనల్ పూర్వ గవర్నర్ పుట్టిన రోజు సందర్భంగా గర్మిళపల్లి పాఠశాలలో మంగళవారం క్లబ్ బాధ్యులు 100 మొక్కలు నాటారు. మాజీ సర్పంచ్ లెక్కల వెంకట్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య, కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళి

వరంగల్ : ఎంజీఎం సెంటర్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి జూపల్లి

వరంగల్/హనుమకొండ చౌరస్తా/భీమదేవరపల్లి/ హసన్‌పర్తి, ఆగస్టు 20 : మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంజీఎం సెంటర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లా భాస్కర్ పాల్గొన్నారు. అలాగే, హనుమకొండలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని ఆధ్వర్యంలో రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పించారు. వరంగల్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టంపెల్లి అయిలయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. హసన్‌పర్తి మండలం సీతంపేటలో మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, 66వ డివిజన్ అధ్యక్షుడు కిరణ్, యూత్ మండల అధ్యక్షుడు చరణ్, మండల మహిళా అధ్యక్షురాలు పూల, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

రేపు సైన్స్ కేంద్రంలో విద్యార్థులకు పోటీలు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 20: మిషన్ చంద్రయాన్‌లో భాగంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకుని హనుమకొండ జిల్లా విద్యాశాఖ, వరంగల్ ప్రాంతీయ సైన్స్ కేంద్రం సంయుక్తంగా జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 22న ఉదయం 9